X-66

# UNIVERSITY OF HYDERABAD
## Ph.D. Telugu: 2011

Hall Ticket Number: [ ]

INSTRUCTIONS:

1. Write your Hall Ticket Number in the appropriate space provided above.
2. Candidates are prohibited from writing their names or any distinctive mark religious or any other type, leading to disclosure of their Identity in any part of their answer book or objective paper.
3. Candidates are informed to use separate answer book for Part "B"
4. The entire question paper Part- "A", "B" should be tagged together with the answer script and returned.

AWARD OF MARKS

| | Question No. | Marks |
|---|---|---|
| **PART-A** | **I. Marks Secured:** | |
| **PART-B** | **II**<br>**III.**<br>**IV** | |
| | **TOTAL:** | |

# UNIVERSITY OF HYDERABAD X-66

## Ph.D. TELUGU: 2011

## Part - A

**Objective Type Questions** **Marks: 25**

క్రింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి నాలుగేసి ప్రత్యామ్నాయ సమాధానాలు ఉన్నాయి. వాటిలో ఒక్కటి సరియైన సమాధానం ఉంటుంది. **దాన్ని గుర్తించి బ్రాకెట్ లో నింపండి**

---

1.గాథా సప్తశతి లోని గాథ అంటే - ( )

A. కథ B. పద్యనామం C. చరిత్ర D. ఉపాఖ్యానం

2.స్ఫురదరుణాంశురాగరుచి ........ అనే పద్యం ( )

A. నన్నయభారతంలోని చివరి పద్యం B. ఎఱ్ఱని రామాయణంలోనిది

C. ఎఱ్ఱన భారతారంభపద్యం D. తిక్కన ఉద్యోగపర్వం లోనిది

3. పెద్దనకు ఈ గ్రామాన్ని రాయలు అగ్రహారంగా దానంచేశాడు – ( )

A.తిప్పలూరు B. కోకటం C. పెనుగొండ D.ఆనిగొంది

4. జాత్యముగామి నొప్పయిన సంస్కృతమెయ్యెడ జొన్ప ...... అన్న కవి ( )

A. పాల్కురికి సోమన B. నన్నెచోడుడు C. తిక్కన D. చేమకూర వేంకటకవి

5. ధ్వన్యాత్మక లిపిలో ( Phonetic Script ) మొట్టమొదటిసారిగా ఒకభాషకు వ్యాకరణం రచించినవారు - ( )

A. కాల్డ్వెల్ B. బ్లూమ్ ఫీల్డ్ C. సునీత్ కుమార్ ఛటర్జీ D. గిడుగు రామమూర్తి

6. ఏడు + పది = డెబ్బది – ఇలా జరిగిన ధ్వని పరిణామాన్ని --- అంటారు ( )

A. వర్ణ సమీకరణం B. వర్ణవ్యత్యయం C. వర్ణ నాశం D. అక్షలోపం

7. ఎఱ్ఱన నృసింహపురాణానికి మూలం - ( )

A. బ్రహ్మాండపురాణం B. స్కాందపురాణం C. నారద పురాణం D. భాగవతపురాణం

8. సవర భాష ఈ భాషాకుటుంబానికి చెందినది – ( )

A. ఆస్ట్రిక్ B. ఇండో ఆర్యన్ C. ద్రావిడ D. సైనో టిబెటన్

9. వీటిలో అగ్రాచ్చు ( front vowel ) కానిది – ( )

A. ఇ B. ఒ C. ఈ D. ఏ

10. విద్యమాన ధ్వంస ప్రతియోగి అనగా - ( )

A. భూతం B. వర్తమానం C. భవిష్యత్తు D. తద్ధర్మం

11. ఆకాశము చీకటిని వర్షించు చున్నట్లు ఉన్నది - ఈ వాక్యంలోని అలంకారం ( )

A. ఉపమ B. రూపకం C. ఉత్ప్రేక్ష D. అతిశయోక్తి

12. వెండి బంగారం మొదలైన పేర్లతో క్రొత్త వృత్తాలను రచించిన వారు - ( )

A. కొక్కొండ వెంకటరత్నం B. చావలి బంగారమ్మ C. ఆరుద్ర D. కృష్ణశాస్త్రి

13. తెనుగునకున్న వ్యాకరణదీపము చిన్నది - అన్నవారు ( )

A. వేంకటరామకృష్ణకవులు B. తిరుపతి వేంకట కవులు

C. కొప్పరపుసోదరకవులు D. వేంకట పార్వతీశ్వర కవులు

14. ఎవరన్నారివి కన్నులని మధువొలికే గిన్నెలివి - ఈ వాక్యంలో అలంకారం ( )

A. ఉత్ప్రేక్ష B. భ్రాంతిమత్ C. సందేహ D. అపహ్నవ

15. నా అక్షరాలు ప్రజాశక్తుల వహించే విజయ ఐరావతాలు - అని అన్న కవి ( )

A. కృష్ణశాస్త్రి B. శ్రీ శ్రీ C. తిలక్ D. సి. నా. రె.

16. మొట్ట మొదట FOLK LORE అన్న పదాన్ని ఈయన వాడారు - ( )

A. C.P.BROWN B. R.S. BOGGS C. STITH THOMSON D. W.J.THOMS

17. ఇటీవల సాహిత్య అకాడమీ అవార్డు పొందిన వివాస్పదమైన నవల - ( )

A. సావిత్రి B. ద్రౌపది C. లోపలి మనిషి D. కామోత్సవ్

18. కవిత్వము సత్యమునుండి రెండు సార్లు విడువడినది. కాన గ్రహించరాదు అని అన్న వారు - ( )

A. అరిస్టాటిల్ B. ఐ.ఎ. రిచర్డ్స్ C. ప్లేటో D. కాల్ రిడ్జి

19. రసము ఈ వృత్తిచే అభివ్యక్తమగును - ( )

A. అభిధా B. లక్షణా C. తాత్పర్య D. వ్యంజనా

20. తెలుగు సాహిత్య విమర్శలో ఆధునిక విమర్శ సూత్రాలను ప్రవేశపెట్టినవారు - ( )

A. కొలకలూరి ఇనాక్ B. సంపత్కుమారాచార్య C. జి.వి. సుబ్రహ్మణ్యం D. కట్టమంచి

21. ఇంద్రశత్రువు అనేది తత్పురుష సమాసమేకాక మరోసమాసం కూడా – అది ( )

A. కర్మధారయం B.ద్వంద్వం C. ద్విగువు D. బహువ్రీహి

22. ఆంధ్ర దేశపు నిలువుటద్దం పగిలి పోయింది అని శ్రీ శ్రీ వీరిని గురించి అన్నాడు ( )

A. చలం B. కృష్ణశాస్త్రి C. తిలక్ D. జాషువా

23 . ఒక సూర్యగణం రెండు ఇంద్ర గణాలు తరువాత ఈగణాలు చేరితే ఒక పద్యపాదం అవుతుంది -( )

A. ఒక సూర్యగణం B.రెండు చంద్రగణాలు C. రెండు భగణాలు D. రెండు సూర్యగణాలు

24. క్రియాన్వయం లేని విభక్తి - ( )

A. తృతీయ B. షష్ఠి C. ప్రథమ D. సప్తమి

25. 'OLD MAN AND THE SEA' అనే నవలకు అనుసరణగా వచ్చిన తెలుగునవల - ( )

A. మూగవాని పిల్లన గ్రోవి B.చివరి గుడిసె C. అతడు అడవిని జయించాడు D. మునెమ్మ

Part - B Contd...

## Part – B ( Marks: 50) X-66

సూచన – ఈ భాగంలోని ప్రశ్నలకు సమాధానాలు విడిగా ఇచ్చే సమాధాన పత్రంలో రాయండి. ఈ భాగంలో II , III, IV నంబర్లుగల ప్రశ్నలు ఉన్నాయి. ఒక్కొక్క ప్రశ్నకు సమాధానాన్ని కొత్తపేజీ లో మొదలుపెట్టి రాయండి. ఈ ప్రశ్నపత్రాన్ని కూడా మీ సమాధాన పత్రంతో జత పరుస్తూ Part –A తో కలిపి ఇచ్చివేయండి.

---

II. ఈ కిందివాటిలో ఒక అంశాన్ని సమగ్రంగా చర్చించండి - 20

1. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రాంతీయ భాషలు
2. దళిత కవిత్వం – కవితా శిల్పం
3. జానపద కవిత్వం – ఛందోలంకారాలు
4. తెలుగు నవల - సమకాలీనత
5. దక్షిణాంధ్రయుగ సాహిత్యం – ప్రయోగ వైశిష్ట్యం

III. కిందివాటిలో ఒక దానికి పరిశోధన ప్రణాళికను వివరించండి – 15

1. ఆధునిక భాషగా తెలుగు అభివృద్ధి
2. తెలుగు కవిత్వం – ప్రాంతీయ చైతన్యం
3. తెలుగు కథ – ప్రపంచీకరణ
4. తెలుగునాటకం – పరిణామం
5. పద్యకవిత్వం – క్రమ పరిణామం

IV. కిందివాటిలో ఒకదానికి సమగ్ర విమర్శ రాయండి - 15

A. నీలపయోద మండలము నిశ్చలలీల వెలుంగఁ జేయుచుం
గ్రాలెడు వాలుఁ గ్రొమ్మెఱుఁగు క్రైవడిఁ దద్వనభూమి నెంతయున్
లాలిత దేహకాంతి పటలంబునఁ జేసి వెలుంగఁ జేయు న
బ్బాల వినీల కుంతల విభాసినిఁ జూచి సవిస్మయాత్ముఁడై.

B. మట్టిలో పడ్డాను
మౌనంలా నిలబడ్డాను.
ఎదురుగా ఉదయ సూర్యుడు
ఎక్కడివాడో
నాలాగే ఎదిగి వస్తున్నాడు.
వేయిచేతులతో ఈదుతున్నాడు
వినువీథుల పాథోధులను.
బురద నవ్వింది కమలాలుగా
పువ్వు నవ్వింది భ్రమరాలుగా
పుడమి కదిలింది చరణాలుగా
జడిమ కదిలింది హరిణాలుగా
నీటికి రెక్కలు మొలిచి నింగి నందుకుంది.
నింగికి అడుగులు కదిలి నేల నందుకుంది.

నడుస్తున్నాను నేనూ
మడమ తిప్పని మార్తాండునిలా
విహంగాల కూజితాలను విసిరేసుకుంటూ
ప్రవాహాల తుషారాలను ఎగరేసుకుంటూ.
నడుస్తున్నాయి నన్నంటి
తరుశిఖలు తలలూపుకుంటూ
వనవల్లికలు హల్లీసక మాడుకుంటూ
చిరుతపచ్చికలు చిటికలేసుకుంటూ.
పయనిస్తున్నాయి నా వెంట
పవన తరంగిణు లెన్నో
గుహల గుండెలను పలికించుకుంటూ
కుసుమ బృందాలను నడిపించు కుంటూ.

*********